ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 03.11.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రంగారెడ్డి జిల్లా మీర్జాగూడా దగ్గర ఈ ఉదయం ఆర్.టిసి బస్సును టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో 19 మంది మరణించారు.
2. బస్సు ప్రమాదంలో 19 మంది మరణించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ , పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.
3. పదే పదే ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో జాతీయ రహదారుల కాంట్రాక్టర్లకు భారీ జరిమానాలు విధించాలని 'కేంద్ర రహదారి రవాణా , జాతీయ రహదారుల శాఖ' నిర్ణయించింది.
4. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

ప్రమాదం:

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఈ ఉదయం RTC బస్సును టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో 19 మంది మరణించారు. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. మితిమీరిన వేగంతో వచ్చిన టిప్పర్ RTC బస్సును ఢీ కొనటంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలియజేశారు. కంకర రాళ్ళ మధ్య ప్రయాణీకులు కూరుకుపోవటంతో JCB ల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు.

బస్సు ప్రమాదం పై సమాచారం కోసం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వం కంట్రోలు రూమ్ ను 912919545 , 9440854433 నెంబర్లతో ఏర్పాటు చేసింది.

ఈ ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. మృతుల్లో పది మంది మహిళలు , 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నట్లు గుర్తించారు.

అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి తగిన వైద్యం అందించేందుకు గాంధీ , ఉస్మానియా ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారందరిని కాపాడేందుకు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని.. హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని

ముఖ్యమంత్రి ఆదేశించారు.   కాగా, ఈ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వంపై విచారణకు ఆదేశించింది.

ఎంఎస్ఎల్

ప్రధాని

రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మరణించిన ప్రతి ఒక్కరి బంధువులకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కూడా ప్రధానమంత్రి ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయనున్నారు.

ఎన్ఎస్డీ

గవర్నర్

విషాదకరమైన బస్సు ప్రమాదంపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు గవర్నర్ సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పీఎన్

కిషన్ రెడ్డి

రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పీఎన్

ప్రమాదం – CM- KCR:

బస్సు ప్రమాదం తనను కలిచి వేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన చోట దృశ్యాలు బాధ కలిగించాయని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తరుపున అన్నిరకాల సాయం అందించనున్నట్లు , ఇందుకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రులు , అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినపుడు RTC తరపున అందించే బెమా తో పాటు బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చే చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

ప్రమాద ఘటనపై ప్రతిపక్ష BRS అధినేత K చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు.

ఎమ్.ఎస్.ఎల్

పొన్నం

చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద బాధితులను రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. క్షతగాత్రులకు నాణ్యమైన

వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రమాదంపై ఆర్టీసీ ఎండీ , పోలీస్ కమిషనర్ ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు.

మరణించిన వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల చొప్పున , క్షతగాత్రులకు రెండు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.

గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి చెప్పారు.

పోస్టుమార్టం పూర్తయ్యాక ఒక్కో మృతదేహానికి ఒక్కో అధికారిని కేటాయించి వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

మరోవైపు.. ప్రమాదానికి కారణాలపై సమగ్ర విచారణ జరిపి , బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

డెస్క్

శ్రీధర్ బాబు

రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం అందగానే జిల్లా కలెక్టర్ , పోలీస్, ఇతర విభాగాల ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును , క్షతగాత్రుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. బాధితులను పరామర్శించేందుకు మంత్రి చేవెళ్ల వెళ్లారు.

పీఎన్

దామోదర

ప్రమాదంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స ను అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

సంగారెడ్డి

సంతాపం

రోడ్డు ప్రమాదంపై అన్ని రాజకీయ పార్టీల ముఖ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు , బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే. తారక రామారావు తదితరులు సంతాపం తెలియజేశారు.

డెస్క్

జరిమానా

జాతీయ రహదారులపై పదే పదే ప్రమాదాలు జరుగుతున్నట్లయితే ఆ ప్రాంతంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు భారీ జరిమానాలు విధించాలని 'కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ ' నిర్ణయించింది. 'నిర్మించు- నిర్వహించు- బదిలీచేయు' విధానంలో ఈ మేరకు మార్పులు చేసింది. 500 మీటర్ల నిర్దిష్ట

పరిధిలో ఒక ఏడాదిలో ఒకటికంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టర్లకు 25 లక్షల రూపాయల జరిమానా విధిస్తారు. మరుసటి ఏడాది మరో ప్రమాదం జరిగితే ఇది 50 లక్షల రూపాయలకు పెరుగుతుంది. 15-20 ఏళ్లపాటు అమల్లో ఉండే ఒప్పందాల్లో కాంట్రాక్టర్లకు జవాబుదారీతనం ఉండేలా చూడటం దీని ఉద్దేశం అని రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ స్పష్టంచేశారు.

డెస్క్

రాజన్నసిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 20 నుంచి 26 వరకు అటవీ జంతు గణన నిర్వహించనున్నట్టు, జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి పేర్కొన్నారు. ఇప్పటికే సిబ్బందికి క్షేత్ర స్థాయి శిక్షణ ను  ఇచ్చామన్నారు అటవీ జంతువుల గణన ఎలా చేపట్టాలనే అంశాలపై సిబ్బందికి వివరించినట్లు ఆమె పేర్కొన్నారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

వాతావరణం

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 5 సెంటీమీటర్లు , కామారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో 4 సెంటీమీటర్లు, సిద్దిపేట, నల్గొండ జిల్లాలో మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం

తెలియజేసింది.  ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది.

పీఎన్

నక్సల్స్

దేశంలోని తొమ్మిది రాష్ట్రాల్లో ఈ ఏడాది ఏప్రిల్ 1నాటికి 46గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కి తగ్గినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజా సమీక్షలో పేర్కొంది. వీటిలో 11 జిల్లాలు మాత్రమే వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నట్లు తెలిపింది. కేవలం 4 జిల్లాల్లో వామపక్ష తీవ్రవాదం ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడైంది. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ , ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్ భూమ్ , మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్, మహారాష్ట్రలోని గడ్చిరోలి ఈ జాబితాలో ఉన్నాయి. వామపక్ష తీవ్రవాదంతో ప్రభావితమైన జిల్లాల సంఖ్య ఈ ఏడాది ఏప్రిల్‌లో 6గా ఉండగా ఇప్పుడు 3కు తగ్గినట్లు తెలిపింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ , నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయి.

డెస్క్

గోల్ఫ్

హైదరాబాద్ లో 60వ ఐజీఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిన్న ప్రారంభించారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో 24 దేశాలకు చెందిన  180 మంది రోటరీ గోల్ఫ్ క్రీడాకారులు

పాల్గొంటున్నారు. రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ , గోల్ఫింగ్ ఫెలోషిప్ ఆఫ్ రోటారియన్స్ సహకారంతో ప్రసూతి, శిశు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతీ ఏడాదీ దీనిని నిర్వహిస్తోంది.

పీఎన్

రాకెట్

శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్- షార్ నుంచి నిన్న సాయంత్రం చేసిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఎల్‌వీఎం3-ఎం5 ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లింది. సీఎంఎస్-03 సమాచార ఉపగ్రహాన్ని ఈ రాకెట్ మోసుకెళ్లింది. ఈ ఉపగ్రహం దేశానికి సమాచార సేవలు అందిస్తుంది. ఇప్పటివరకు మనదేశం ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లోకెల్లా ఇదే పెద్దది. దీని బరువు 4వేల 410 కిలోలు. హిందూ మహాసముద్రంలో చైనా నౌకల కదలికలకు చెక్‌పెట్టేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. యుద్ధనౌకలు , జలాంతర్గాములు కమ్యూనికేషన్ సాగించేందుకు కూడా తోడ్పడుతుంది.

డెస్క్

జనగణన

నల్గొండ జిల్లా తిప్పర్తి మండలంలో నిర్వహించనున్న 2027- జనగణన ముందస్తు కార్యక్రమంలో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు.